بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

# Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 29.03.2019 (Telugu)

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల సద్గుణముల ఆసక్తికర ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 29.03.2019 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి. నేడు నేను ప్రస్తావించనున్న మొదటి అనుచరుని పేరు హజ్రత్ తులైబ్ బిన్ ఉమైర్. వీరి ఉర్ఫ్ అబూఅది. వీరి తల్లి పేరు ఉర్వ, వీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త (తండ్రి సోదరి) అయిన అబ్దుల్ ముత్తలిబ్ కుమార్తె. ఆరంభములో ఇస్లాం స్వీకరించిన వారిలో వీరొకరు. ఇస్లాం స్వీకరించిన తర్వాత వీరు తమ తల్లి వద్దకు వెళ్ళి వారితో ఇట్లనిరి. నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించి, సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్ తఆలాను విశ్వసించినాను. అందుకు బదులుగా వారి తల్లి ఇట్లనిరి. నీ సహాయము, సహకారమునకు నీ మామయ్య కుమారులు అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కువ అర్హులే. అనంతరం ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! స్త్రీలమైన మాలో పురుషుల వలె శక్తి యున్నచో మేము కూడ తప్పకుండా వారిని అనుసరించేవారము, వారికి సహాయ సహకారాలు అందించేవారము. హజ్రత్ తులైబ్ ఇట్లనిరి. అటులైనచో మీరు ఇస్లాం స్వీకరించి నబీ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎందుకు అనుసరించరు. మీ సోదరులు హంజ కూడ ఇస్లాం స్వీకరించిరి. వారిట్లనిరి. నేను నా సోదరీమణుల స్పందన చూసిన తర్వాత నేను కూడ వారిలో చేరుతాను. బదులుగా హజ్రత్ తులైబ్ ఇట్లనిరి. అల్లాహ్ సాక్షిగా నేను మీతో ఇట్లు వేడుకొంటున్నాను. మీరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి వారికి సలాం తెలపండి, వారిని ధృవీకరించండి, అల్లాహ్ తఆలా తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ సందేశహరులని సాక్ష్యమివ్వండి. అప్పుడు వారి తల్లి ఇట్లనిరి. అల్లాహ్ తఆలా తప్ప మరెవరు ఆరాధనకు అర్హులు లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ సందేశహరులని నేను కూడ సాక్ష్యమిచ్చుచున్నాను. అనంతరం వారు

తమ వాక్చాతుర్యం తో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నకు రక్షణ కల్పించేవారు. వారికి సహకరించాలని, వారి విధేయత వహించాలని తమ కుమారున్ని కూడ ఆదేశించేవారు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానించినందుకు ఒక అన్యారాధకుణ్ణి ఇస్లాంలో గాయ పరచిన మొట్ట మొదటి వ్యక్తి వీరేనని చరిత్రలో టలదు. దీని వివరణ ఇట్లు గలదు. ఒక రోజు ఔఫ్ బిన్ సిబ్రహ్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించెను. హజ్రత్ తులైబ్ ఒంటె దౌడ ఎముక తీసుకొని అతణ్ణి కొట్టి గాయపరచిరి. ఒకరు వారి తల్లి ఇట్లు ఫిర్యాదు చేసిరి. మీ కుమారుడు ఏమి చూసినాడో మీరు చూడలేదా? వారిట్లు సమాధానమిచ్చిరి. **ఇన్న తులైబన్ నసరబ్న ఖాలనహూ వ సఆహు ఫీ దమిహి వ మాలిహి** అనగా తలీబ్ తన చిన్నమ్మ కుమారునికి సహాయము చేసెను. అతడు తన రక్తము, ధనముతో సానుభూతి తెలిపెను. కొన్ని కథనముల ప్రకారము హజ్రత్ తులైబ్ అబూలహబ్ లేదా అబూజహల్‌ను గాయపరచెను. మరో కథనము మేరకు వారు దాడి చేసిన విషయము గురించి వారి తల్లికి ఫిర్యాదు చేయబడగా వారిట్లనిరి. సత్యముతో అవతరించిన తన మామయ్య కుమారుడైన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించిన రోజే తులైబ్‌నకు ఉత్తమోత్తమ రోజు.

హజ్రత్ తులైబ్ ఎబిసీనియా వైపు ప్రస్థానము చేసిన ముస్లిములలో చేరిరి. ఖురైషీయులు ముస్లిములైనారని అపోహ వ్యాపించినప్పుడు వీరు కూడ మక్కాకు తిరిగి వచ్చిరి.

మదీనాకు ప్రస్థానము చేసిన తర్వాత హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సల్మా అజ్‌లాని వద్ద నివాసముండిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ తులైబ్, హజ్రత్ మున్జిర్ బిన్ అమర్‌ను పరస్పరం సోదరలుగా చేసిరి. వీరు పెద్ద అనుచరులలో పరిగణించబడేవారు. అజ్నాదీన్ యుద్ధము రోజున వీరు 35 సం॥ల వయసులో అమరులైరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ సాలిమ్ మౌలా ఇబ్నె అబీ హుజైఫా. వీరి ఉర్ఫ్ అబూఅబ్దుల్లాహ్ యుండెను. వీరి తండ్రి పేరు మిఖల్ యుండెను. వీరు పెద్ద అనుచరులలో పరిగణించబడేవారు. వీరు ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ముందే మదీనాకు ప్రస్థానము చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సాలిమ్, మఆజ్ బిన్ మాఅసస్‌ను పరస్పరం సోదరలుగా చేసిరి.

ప్రస్తావించబడనున్న మరో అనుచరుని పేరు హజ్రత్ అత్బాన్ బిన్ మాలిక్. వీరు ఖజ్రజ్ తెగ లోని మనూసాలిమ్ బిన్ ఔఫ్ వర్గమునకు చెందినవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరిని, హజ్రత్ ఉమర్‌ను పరస్పరం సోదరలుగా చేసిరి. వీరు బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవితములో వీరి చూపు పోయినది. వీరు హజ్రత్ ముఆవియా ప్రభుత్వ హయాంలో మృతి చెందిరి. ఒక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అత్బాన్ బిన్ మాలిక్ చూపు పోయినప్పుడు సామూహిక్ నమాజ్ విడిగా చదువుటకు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి అడిగిరి. వారిట్లనిరి. నీకు అజాన్ వినిపించుచున్నదా? అవునని హజ్రత్ అత్బాన్ సమాధానమిచ్చిరి. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇందుకు అనుమతి ఇవ్వలేదు. సహీ బుఖారి కథనముతో తెలిసినదేమనగా తర్వాత నబీ కరీం సల్లల్లాహు అలైహి వారు నమాజ్ చదువుచున్న చోట సమామూహిక నమాజ్ చదువవలెననే నిబంధనతో వారు స్వగృహములోనే నమాజ్ చదువుకోవచ్చుచని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతిచ్చిరి. హజ్రత్ అత్బాన్ మనవి చేయగా ఆఁహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారింటికి వెళ్లి ఒక చోట నమాజ్ చదివి ఆ చోటును బా జమాఅత్ నమాజ్ కొరకు కేటాయించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కావున ఈ విషయమును సదా గుర్తుంచుకోగలరు. ఇక్కడ కూడ దూరము ఎక్కువ యున్నచో, ఇక్కడికి రావడానికి సమయము లేకున్నచో అహ్మదీయుఉల తమ తమ గుహములలో నమాజ్ కేంద్రములను ఏర్పాటు చేసుకొని అక్కడ నమాజ్ బాజమాఅత్ చదవలగరు. ఈ ఆదేశములను పాటించుటకు అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇప్పుడు నేను మృతి చెందిన కొందరి గురించి ప్రస్తావింతును. మొదటి వారు గౌ॥ గులాం ముస్తఫా ఈవాన్ రబ్వా గారు. 1 మార్చి తేదీన 78 సం॥ల వయసులో మృతి చెందిరి. اناللهواناالیہراجعون అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు జన్మతా అహ్మదీయులు. వీరి వంశములో అహ్మదియ్యద్ వీరి తాత (తండ్రి తరపున) దీవాన్ బఖ్ష్ గారిచే వచ్చినది. వీరు ఐదు పూట నమాజ్ చదివేవారు. తహజ్జుద్ నమాజ్ క్రమం తప్పకుండా చదివేవారు. చాలా నిష్ఠాపరులు. సహాయకారి, మృదువుగా కలిసి మెలిసి వుండేవారు. నిరాడంబర స్వభావికులు. చాలా దుఆలు చేసేవారు. అతిథి మర్యాదలు చేసేవారు. బంధువులతో కలిసి మెలిసి వుండేవారు. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవారు. చాలా వినమ్రులు. జమాఅత్ వ్యవస్థతో పాటు ఖిలాఫత్‌ను చాలా అభిమానించేవారు. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక!

రెండవ వారు గౌ॥ అమతుల్ హై గారు. వీరు ముహమ్మద్ నవాజ్ కాహ్‌గఢీ గారి సతీమణి. 1 మార్చి తేదీన మృతి చెందిరి. اناللهواناالیہراجعون. ఇంకా వారు రెండు సంసవత్సరముల వయసులోనే వున్నప్పుడు వీరి తండ్రి మృతి చెందిరి. వీరి పెద్ద నాన్న ముహమ్మద్ ఇబ్రాహీమ్ గారు వీరిని పోషించిరి.

మృతురాలు జన్మతా అహ్మదీయులు. వీరి వంశములో అహ్మదియ్యత్ 1903 సం॥లోనే ప్రవేశించెను. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసిరి. వీరికి ఆరుగురు కుమార్తెలు ఐదుగురు కుమారులను అల్లాహ్ తఆలా ప్రసాదించెను. వీరి కుమారుడు హాఫిజ్ మహ్మూద్ గారిట్లు తెలిపిరి. మా తల్లి దండ్రులు జమాఅత్ సేవకు వీరు జీవింతాంతం ప్రాధాన్యతనిచ్చిరి. మాకు జమాఅత్ వ్యవస్థ, ఖిలాఫతె అహ్మదియ్యతో సంబంధము కలిగి వుండాలని ఆదేశించిరి. నమాజ్ బా జమాఅత్‌నకు బద్దులుగా చేసిరి. ప్రతి త్యాగమునకు వారు సిద్ధముగా యుండేవారు. అల్లాహ్ తఆలా వీరి స్థాయి అంతస్థులను పెంచుగాక, వీరిని కరుణించుగాక! వీరి సంతానము, కుమారులు కూడ వీరి పుణ్యములను కొనసాగించుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................